# ★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు


CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in

Head Office : D.No. 3-178, 5th Lane,
ADARSH NAGAR, VISAKHAPATNAM-530 040

Postal Regd. No. VSP-142/07-09
RNI APTEL /2006/17980


# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

విశాఖపట్నం సంపుటి : 3 సంచిక : 18 ఎడిటర్ : **వై. కనకరాజు** 2009 మే 1-15 పేజీలు : 8 వెల : రూ. 5/-


**★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.**

**★ ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు.**




**★ సర్వోన్నతుడగు దేవుడు మానవుల రాజ్యముపైన అధికారియైయున్నాడనియు, తానెవనికి దాని ననుగ్రహింప నిచ్ఛయించునో వానికి అనుగ్రహించు ననియు నీవు తెలిసికొనువరకు....**

ప్రభువునందు ప్రియులకు! సర్వోన్నతుడైన దేవుడే మానవుల రాజ్యానికి అధికారి. మానవుల రాజ్యానికి అధికారులుగా ఆయన ఇచ్ఛ ప్రకారం ఎవరినైనా ఆయనే నిర్ణయించి అనుగ్రహిస్తారన్నదే లేఖన భావం. కాబట్టి ఆయనిష్టప్రకారం ఏర్పరచబడే ప్రభుత్వము... తద్వారా ఏర్పడే పాలకులు, అధికారులను గూర్చి మనం మంచిగా ఆలోచిస్తూ ప్రార్థించాలి. ఎందుకంటే మనపై పాలకుల్ని నిర్ణయించే దేవుడు **'మంచివాడు'**. -ఎడిటర్.

మంచివాళ్లనిపించుకొనుట బహుకష్టం. లోకంలో అందరికీ శరీరాను బంధాలుంటాయి. జననం నుండి మరణం వరకు లోకస్థులకెన్నో బంధనాలు, వాటితో ఏర్పడే బాంధవ్యాలు ఉండుట సహజం. వాటిని జయించుటకే అనేక విధాలా ప్రయత్నిస్తుంటారు. అందు విజయులైనవారు బహుస్వల్పము. అట్టివారినే లోకం మంచివారిగా గుర్తిస్తుంది. కానీ వారి సన్నిహితులైన కొందరిని ప్రశ్నిస్తే వారు ఏకీభవించక పోవచ్చు. దానికనేక కారణాలుండొచ్చు. అయినా మంచి వారుగా ఎవరైనా లోకాన కొందరిచేతైనా మంచివారిగా గుర్తింపుపొందుట ఎన్నదగిందే. అట్టివారు అనేకులకు స్ఫూర్తిగా నిలుస్తారనుటలో సందేహము లేదు. సంపూర్ణంగా ఎవరైనా "మంచివాడు" అన్పించు కోవాలంటే ఎంతో నిబద్ధతతో కూడిన జీవితం జీవించాలి. జీవితంలో ప్రతిక్షణాన్ని మంచివైపు పయనింపజేయుటకు ప్రయత్నించాలి. ఎవరైనా కుటుంబస్థుల కొరకు మంచిగా ఉంటే... ఆయన మంచిగా ఉంటూ తన కుటుంబాన్ని ఎంతోమంచిగా లోకంలో తీర్చిదిద్దుకున్నాడన్న సాక్ష్యం లోకులు చెప్తారు. ఆయన వారి కుటుంబానికి తన జీవితాంతం మంచేచేసాడని కితాబిస్తారు. అక్కడితో ఆ మంచితనం తాలూకా గుర్తింపు ముగుస్తుంది. తరువాత కాలంలో తరుగుతూ కొన్నాళ్ళకు మరుగైపోతుంది. అదే మంచివాడుగా ఉంటూ తన తరంలోనున్న వారందరి కోసం తపిస్తే ఆ మంచిపేరు మరెన్నో తరాల వారు గుర్తుచేసుకుంటూ స్మరిస్తారు. అందుకు నిదర్శనమే లోకంలో అనేక మంచిపనులు చేసిన వారిని గూర్చి నేడు ఎందరో తలంచుకొనుట వింటుంటాం, వింటూనే ఉంటాం. అట్టివారిలో కొందరిని గూర్చైతే పాఠ్యపుస్తకాల్లో పాఠ్యాంశాలుగా కూడా చదువుతున్నాం. ఇదో గొప్పసంగతి! ఆయా పాఠ్యాంశాల ద్వారా వారు తరతరాలు గుర్తుంటారు. వారిలా అందరూ జీవిస్తూ వారిని ఆదర్శంగా తీసుకోవాలని బోధించబడుతున్నాం. మంచివారిని గూర్చి చరిత్రకారులు వ్రాసిందాన్ని ఎవరూ కొట్టివేయలేరు. మరుగుపరచలేరు. అందువల్ల మంచివాడుగా జీవిస్తే ఏమొస్తుంది? అన్నీ కష్టాలే, నష్టాలే అంటూ కొందరు మాట్లాడే మాటలను పట్టించుకోకుండుట మేలు. లోకంలో ఎప్పటికైనా నిలబడేది మంచే! ఎందుకంటే లోకాన్ని కలుగజేసిన దేవుడు "మంచివాడు". ఆయన పక్షపాతం లేకుండా మంచివాళ్లకూ చెడ్డవాళ్ళకూ దేవుడే. మంచి కంటే చెడు చేసేవారినే ఎక్కువగా ప్రేమించేదేవుడు. తన ప్రేమ ద్వారా చెడ్డవారి మనసులను మార్చి మంచిమార్గాన నడుపుతూ వారికి గుర్తింపు కలుగజేయుటకే ఆయన ఎక్కువగా ఇష్టపడతారు. అలా అని చెప్పి అందరూ చెడుచేసి చెడ్డవారవ్వాలని కాదు. మంచి వారెపుడు ఎవరికీ ఏ హానీ చేయరు. వారి వల్ల ఎవరికీ ఎటువంటి కష్టనష్టా లుండవు. అందువల్లే దేవుడు తన కృపను చెడ్డవారిపై కుమ్మరిస్తూ వారిని మంచిగా మారుస్తుం టారు. తద్వారా లోకంలో మంచివాళ్ల సంఖ్య పెరగాలన్నదే దైవోద్దేశం. ఈ లోకంలో జీవనం ముగియగానే మానవు లందరూ తన యొద్దకే రావాలని దేవుని కోరిక. నరకానికి జారిపోకుండా దేవుని చెంతకు చేరేందుకు మంచిగా లోకంలో జీవించగలచాలి. దేవుడు 'మంచివాడు'. ఆయన మంచి వాళ్లనే తన యొద్దకు చేర్చుకొంటారు.

*(వచ్చే సంచికలో...)*

### ★ యెహోవా మంచివాడు

నిజమేకదా! ఆయనకన్నా మంచివాడెవడు? శరీరానికి దాని ఆశలకు లోబడిన వ్యక్తులెవరైనా మంచిగా జీవించి


విశాఖలో **రక్షణ టీవి ఆధ్వర్యంలో పాస్టర్స్ & క్రిష్టియన్ లీడర్స్ మీట్** *2లో* ➤

**కల్వరి మహోత్సవాలు** *6లో* ➤

**పర్ణశాలల పండుగ** *7లో* ➤

**క్రైస్తవ ఉజ్జీవ మహా సభలు** *6లో* ➤

**ప్రపంచ ప్రార్థనా దినం** *8లో* ➤

**ఆంధ్రబాప్టిస్టు చర్చి తగరపు వలస** *6లో* ➤


## North East West South

### కేంద్రంలో... రాష్ట్రంలో...

**ఒక ఘట్టం ముగిసింది. ఇక పరిపాలనే తరువాయి... తేలేది మే 16నే....**

**కాంగ్రెస్**





**బిజెపి**




**తృతీయ కూటమి**

?

**కాంగ్రెస్**



**టిడిపి**



**పిఆర్‌పి**



### టూకీగా....


**రాజధానిలో విషాదం**

భోలక్‌పూర్ సంఘటన ఓ వైపు. కలరా మరో వైపు.

### ఆద్వానికి కెసిఆర్ మద్దతు!



ఎన్నికల తర్వాత బిజెపి నేతృత్వంలో ప్రభుత్వానికి మద్దతిస్తామని కెసిఆర్ స్పష్టం చేసినట్లు విశ్వసనీయ సమాచారం.



### ఎలక్షన్ సిత్రాలు.... వీళ్లా పాస్టర్లు...?!

రాజకీయనాయకుల వెంట పాస్టర్ల పరుగు. విశాఖలో ఈ జాడ్యం మరీ ఎక్కువ! దొరికిన కాడికి దొరికినంత దండుకున్న పాస్టర్లు(?).ఈ లిస్టులో గాజువాక,సింథియా, విశాఖ సిటీ, సింహాచలం తదితర అనేక ప్రాంతాల పాస్టర్లున్నట్లు వినికిడి. వీరి ప్రార్థనలు నిజంగా ఫలిస్తే ఒక్కో నియోజకవర్గానికి ముగ్గురు ఎం.ఎల్.ఏ లు తప్పని సరిగా ఉండాలంటూ విశ్వాసులు నవ్వుకుంటున్నారు. ఎందుకంటే వీరి లబ్ధి కొరకు ఎన్నికల్లో నిలబడ్డ ప్రధాన పార్టీల ప్రతీ అభ్యర్థి గెలవాలని ప్రార్థించారట మరి! ఇవన్నీ తెలిసిన విశ్వాసులు వీళ్లా పాస్టర్లు...?! అని ఈసడించుకుంటున్నారు. ఆ కథాకమామీషేంటో తదుపరి సంచికల్లో....

### మేడే నాడు ప్రారంభించబడిన క్వర్క్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చ్

- ❑ పాస్టర్ ఐజియా ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించబడిన చర్చ్.
- ❑ ముఖ్య అతిధులుగా రెవ.డా. అరుణ్ కుమార్ కె. మహంతి (ఎ.యం.జి.), రెవ. డా. సి.హెచ్. అర్జున్‌రావు (విజన్ నేటివ్స్) తదితరులు.....
- ❑ పైన ప్రసంగాలు జరుగుచుండగానే క్రింద భోజనాలు ముగించిన విశ్వాసులు.
- ❑ నిర్వాహకులు సమయాభావం పాటించ లేదని విశ్వాసుల అభిప్రాయం.

చర్చి నిర్మాణం సంపూర్తి కాకుండానే ప్రారంభించాల్సిన అగత్యమేంటోనని చర్చించుకున్న విశ్వాసులు మరియు ఆహ్వానితులు

*సంపూర్తి వివరాలు తదుపరి సంచికల్లో...*

### వివాదాల సుడి నుండి.... బలమైన కార్యాలలో బాప్టిస్టు సంఘం!

తగరపువలస ఆంధ్రబాప్టిస్టు చర్చి పాలక వర్గం ఆధ్వర్యంలో.... సమాధుల దొడ్డి పునఃప్రారంభం. ప్రారంభించిన రెవ. పి. ఎస్. సింగ్ (భీమిలి బాప్టిస్టు సంఘం), మెయిన్ గేట్ ప్రారంభించిన రెవ.కె. నాయుడు దంపతులు(సిమ్స్ ప్లాటినం బాప్టిస్టు చర్చ్, విజయనగరం)




రెవ.పి.సుందర్‌సింగ్



రెవ.ఎం.ఎ. నాయుడు దంపతులు



రెవ.డా.యం.జాన్ మోజెస్ స్థానిక సంఘఅధ్యక్షులు



రెవ.డా.జోసఫ్ జేమ్స్ స్థానిక సంఘ కార్యదర్శి

# ★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం



## రక్షణ టివీ ఆధ్వర్యంలో విశాఖలో నిర్వహించిన

# ది యునైటెడ్ పాస్టర్స్ & క్రిస్టియన్ లీడర్స్ మీట్

- విశాఖ క్రైస్తవనాయకుల అభిప్రాయాలు... సలహాలు కోరిన ఛానల్ నిర్వాహకులు
- ప్రసారం చేయబడే కార్యక్రమాల్లో కొన్ని తప్పులను ఎత్తిచూపిన క్రైస్తవ నాయకులు
- సర్ధిచెప్పిన బిషప్ కె.ఆర్. సింగ్
- వివరణ ఇచ్చిన రక్షణ టి.వి. అధినేత జె. బెన్‌హర్
- ప్రసంగాలను పరిక్షించి మేలైనవి ఇస్తున్నాం
- ముస్లిం క్రైస్తవ డిబేట్ ప్రసారంలో దొర్లిన లోపాన్ని సవరించి ప్రసారం చేసామన్న జె. బెన్‌హర్
- అందరినీ సమన్వయపర్చిన సువార్త రాజు

ప్రసంగించిన బిషప్.డా.కె.ఆర్.సింగ్

సంపూర్ణ వివరాలు... రక్షణ టి.వి. అధినేత ఇంటర్వ్యూ... రాబోయే సంచికల్లో....







## కావలెను

ఇంటిపనికి/వంటపనికి ఆడమనిషి (45 సం॥),
12 ఏండ్ల బాలిక ఆరోగ్యవంతురాలు,
గుణవంతురాలు కావలెను.
పాస్టర్/సంఘపెద్ద సిఫారసు అవసరం.

డా॥ బొచ్చ మనోహర కుమార్

(అనకాపల్లి) గారిని సంప్రదించగోరుచున్నాము.
ఫోన్ : 08924224992,
9885220879, 9441579822

## క్రైస్తవనాడు లో ప్రకటన ధరలు

| B&W | FULL PAGE | HALF PAGE | QTR. PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 4,500/- | 2,500/- |
| CENTRE PAGES | 5,000/- | 2,800/- | 1600/- |
| REAR PAGE | 8,000/- | 3,500/- | 2,000/- |

| COLOUR | FULL PAGE | HALF PAGE | QUATER PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 9,000/- | 5,000/- |
| CENTRE PAGES | 8,000/- | 4,500/- | 2,500/- |
| REAR PAGE | 16,000/- | 8,000/- | 4,500/- |

ఫోన్స్ : 9346960601, 9490266640, 9292006116


గమనిక: మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి,భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు

★ గుర్తున్న వచనాలు పరిశుద్ధ గ్రంథమైన బైబిల్లోవి

త్వరలో

❑ బైబిల్లో మొహమ్మద్? ❑ బైబిల్ దేవుని గ్రంథం కాదు!
❑ యేసు క్రీస్తు దేవుని కుమారుడు కాదు!!

# ఇస్లాం పేరిట కొందరు ముస్లింలు క్రైస్తవులను గలిబిలి చేయుచున్నారా?!

ప్రభువునందు ప్రియులకు, కొందరు ముస్లిం నాయకులు ఇస్లాంను గూర్చి ప్రకటిస్తూ క్రైస్తవులను గలిబిలికి లోనుగావిస్తున్నారని అనేక ప్రాంతాల్లో వింటున్నాం. ఇస్లాం పేరిట సభలు ఏర్పాటు చేస్తూ బైబిలును, యేసుక్రీస్తును గూర్చి కొన్ని అసంబంద్ధ విషయాలను బోధిస్తున్నారని మా పరిశీలనలోను తెలిసింది. ఆయా విషయాలకు సంబంధించిన కొన్ని వీడియోలను సేకరించాలని ఆశిస్తున్నాం. అందు అనేక విషయాలను ముస్లింలు వివరిస్తూ బైబిలును, యేసుక్రీస్తును క్రైస్తవులు ఉన్నతంగా ఊహించుకుంటున్నారని చెబుతున్నారట! క్రైస్తవులు భావిస్తున్నట్లు యేసుక్రీస్తు దేవుని కుమారులు కారని, బైబిలు దైవగ్రంథం కానేకాదని బైబిలును బట్టియే వివరిస్తూన్నారని తెలిసింది. తర్వాత వారి గ్రంథమైన ఖురాన్‌ను బట్టి కూడా బోధిస్తూ యేసుక్రీస్తును, బైబిలును విమర్శిస్తున్నట్లును అనేకమంది క్రైస్తవులు మాకు తెలిపుతున్నారు. క్రైస్తవనాడులో వాటికి సరైన విధంగా జవాబులిస్తూ ప్రతి స్పందిస్తే అవి చదివి మేము కూడా నిజానిజాలు తెల్సుకొనుటకు అవకాశముంటుందన్న అనేక మంది కోరికను తీర్చాలనే మాకుంది. త్వరలో ఆ శీర్షికను ప్రవేశపెడ్తున్నాం. మీ దగ్గరేమైనా అట్టి వాటికి సంబంధించిన డివిడీలు, సిడీలు గాని ఉంటే తక్షణం క్రైస్తవనాడు కార్యాలయానికి పంపి సహకరించగలరు. మీ స్పందనలకొరకు ఎదురుచుస్తూ... మన ప్రభువైన యేసుక్రీస్తు ఔన్నాత్యాన్ని చదివిన అందరికీ అర్థమయ్యే రీతిలో ప్రచురించుటకు ఇష్టపడుతున్నాం.

**పూర్ణమనస్సుతోను, పూర్ణ ఆత్మతోను, పూర్ణ సత్యముతోను తగు విధంగా జవాబిస్తూ వివరించేట్లు మీరంతా మాకొరకు ప్రార్థించుడి.**

మీ అభిమానానికి పాత్రుడు, క్రీస్తునందు మీ సహోదరుడు - **వై.కనకరాజు (ఎడిటర్)**

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి : 3 సంచిక : 17 1-15 మే , 2009

# సృజనాత్మకత

మానవుల్లో సృజనాత్మక శక్తి కొందరిలోనే ప్రస్ఫుటమౌతుంది. మానవులందరు సమానులైనప్పుడు ఈ తేడాలెందుకు అన్పించకమానదెవరికైనా. దానిక్కారణం ఒకటే! అనేకులు తమకున్న బ్రతుకుల్లో లోటేమిలేదు కాబట్టి ఇలా సుఖంగా బ్రతికితేచాలు అని బావించుటే. అలాంటి బ్రతుకు బ్రతికినవారు పుట్టి, పెరిగి, అందరిలో ఒకడిగా జీవించి మరణిస్తారు. అంతటితో తమ బ్రతుకును ముగించుకుంటారు. అందులో ప్రత్యేకతేంలేదు. అట్టివారే అధిక శాతం కన్పడతారు. అప్పుడప్పుడు అక్కడక్కడ ఎవరోఒకరు తమలో ఉన్న సృజనాత్మకశక్తిని బట్టి భిన్నంగా ఆలోచిస్తూ అనూహ్యంగా జీవిస్తారు. అట్టివారే అసామాన్య విషయాల్ని లోకానికి వెల్లడి పరుస్తుంటారు. అటువంటి మరికొందరికి మార్గదర్శులౌతారు. చరిత్ర సృష్టించే సృజనాన్మకతను తమ బ్రతుకుల్లో కన్పరుస్తారు. పరిశీలనకు పురిగొల్పే సృజనాత్మక శక్తి అందరిలోనూ ఉంటుంది. దాని వాడుకున్నవారే విజ్ఞులు. అదే అనేక అన్వేషణలకు నాంది అవుతుంది. తద్వారా మిగిలినవారెందరికో ఆశ్చర్యం గొలిపే అద్భుత ఆవిష్కరణలకు తెరతీస్తూంది. మానవ మనుగడను శాసిస్తుంది. ఇది దేవుని లక్షణాల్లో ఒకటి. ఆయన బిడ్డలంగా మనము వారసులమే! దేవునిలోనున్న అట్టిశక్తివల్లనే విశ్వం సృజించబడింది. ఆ విశ్వంలో ఓ చిన్న భాగం భూగోళం. అందు 'మనం' సృజించబడినామని బైబిలు స్పష్టీకరిస్తుంది. దేవుని వలన సృజించబడిన మనం, విశ్వాంతరాలను పరిశోధిస్తూ దేవుని శక్తిని అవగాహనచేసుకొనుటకు ప్రయత్నిస్తున్నాం. అందువలనే ఎప్పటికప్పుడు అనేక నూతన విషయాల్ని కనుగొంటున్నాం. సృజనాత్మక శక్తిని మనలో పుష్కలంగా నింపిన దేవునికి స్తోత్రం. అట్టి శక్తిని నిర్వీర్యం గావించకుండా మిగతా వారి మేలు కొరకు వినియోగించాలి. సృజనాత్మకశక్తిని వియోగించుకొన్న మన ముందుతరం వారెందరో మనకు మార్గదర్శులైనారు. అలాగే మన బిడ్డల్లోగల సృజనాత్మకశక్తిని గుర్తించి తగు సహాయం చేయుటే మన కర్తవ్యం. అట్టి బిడ్డలు లోకాన ఆశీర్వదింపబడి ఘనులౌతారనుట నిస్సందేహం. అది తలిదండ్రులైన మన చేతుల్లోనే ఉంది. ఈ విషయమై దేవుని లేఖనం ఏమంటుందో చూద్దాం.....

**★ తాను (దేవుడు) సృజించిన సమస్త జనములకంటె నీకు కీర్తి, ఘనత, సౌందర్యములుకలుగునట్లు నిన్ను హెచ్చించుదునని ఆయన సెలవిచ్చినట్లు....**

ఈ వాక్యంలోనున్న దేవుని ఆశీర్వాదం మనం పొందాలంటే దేవుని లేఖనాల్ని విని ఆచరించాలి. మనం ఆచరించుటయే కాదుగాని మన కుటుంబస్తులకవే నేర్పాలి.అట్టి శిక్షలోనే వారిని ఉంచాలి, పెంచాలి.

**"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తమును.........మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)**

ఎడిటర్‌కు వ్రాయాలంటే :
Y.KANAKA RAJU
POST BOX - 1635,
AKKAYYAPALEM
VISAKHAPATNAM-530 016

కార్యాలయానికి వ్రాయాలంటే:
CHRISTAVANAADU
POST BOX - 405,
WALTAIR R.S.
VISAKHAPATNAM - 530 004

## లోకోక్తులు

మనం అభ్యుదయాన్ని సాధించాలంటే చరిత్రను పునరావృతం చేయడం కాదు. నూతన చరిత్రను సృష్టించగలగాలి.

మనకు కష్టాలు వచ్చినప్పుడు హిమాలయంలా స్థిరంగా ఉండాలి. ఇతరుల కష్టాలకు గంగలా ప్రవహించాలి.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం 48

**బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట**




సేకరణ, వివరణ: వై.ఎల్.రవిరాజు

**"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్సు సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజెప్పటకు చేయు ప్రయత్నమే ఈ "దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్దేశము.**

**★ ఆయన వాటిని నిత్యస్థాయువులుగా స్థిరపరచి యున్నాడు; ఆయన వాటికి కట్టడ నియమించెను; ఏదియు దాని నతిక్రమించదు.**

కోటానుకోట్ల నక్షత్రాలున్న ఈ విశాల విశ్వంలో మన భూమిలాంటి గ్రహం మరెక్కడైనా ఉందా? ఉంటే దాని మీద కూడా మనలాంటి జీవులెవరైనా ఉన్నారా? ఇంతవరకు ఈ ప్రశ్నలకు సరైన జవాబు ఎవరి దగ్గరా లేదు. అలా అని ఏదైనా గ్రహం కనిపిస్తే గబుక్కుని వెళ్లి చూసొచ్చేయడం, మన పొరుగింటికి వెళ్లినంత సులభంకాదు. ఎందుకంటే అంతరిక్షంలో నక్షత్రాల మధ్య, గ్రహాల మధ్య అంతులేని దూరాలు ఉంటాయి. మన సూర్యకుటుంబంలో మన పొరుగున ఉన్న గ్రహాల దగ్గరకి కూడా మనం ఇంతవరకూ వెళ్ళలేకపోవడానికి కారణం అదే. అలా అని వెతకడం మానలేం కదా. అందుకనే అంతరిక్ష పరిశోధకులు ఓ సరికొత్త పరికరాన్ని అంతరిక్షంలోకి పంపారు. దాని పేరు 'కెప్లర్'.

ఒక విధంగా చెప్పాలంటే ఇది అంతరిక్షంలోకి తొంగి చూసే కన్నులాంటిది. ఇందులో ఓ పెద్ద టెలిస్కోపు ఉంటుంది. ఇంకా కంప్యూటర్లు, డిజిటల్ కెమేరా, సూర్యకిరణాలతో పనిచేసే బ్యాటరీల లాంటి పరికరాలు ఉంటాయి. మన భూమి వెనగ్గా ఉంటూ ఇది కూడా సూర్యుని చుట్టూరా తిరుగుతూ ఉంటుంది. అలా తిరుగుతూనే సుదూరంగా ఉండే నక్షత్రాలను చూస్తూ, వాటి చుట్టూ ఏవైనా గ్రహాలు తిరుగుతున్నాయూ అనే విషయాన్ని పసిగడుతుంది. మరి అంత దూరంలో ఉండే నక్షత్రాలే చిన్న చుక్కలా కనిపిస్తాయి కదా. వాటి చుట్టూ తిరిచే గ్రహాలను మాత్రం ఇదెలా చూస్తుందనే సందేహం వచ్చిందా? ఎలాగంటే ఏదైనా గ్రహం ఓ నక్షత్రం చుట్టూ తిరుగుతున్నప్పుడు ఆ నక్షత్రం నుంచి వచ్చే కాంతిలో కొంచెం తగ్గుదల కనిపిస్తుంది. ఆ మార్పుల్ని బట్టి ఏ నక్షత్రాల చుట్టూ గ్రహాలు తిరుగుతున్నాయో కనిపెడుతుందన్నమాట. అలా



ఇది ప్రతి అరగంటకీ లక్ష నక్షత్రాలని నిరంతరం గమనిస్తూ, ఆ సమాచారాన్ని నమోదు చేస్తూ, భూమిపై ఉండే శాస్త్రవేత్తలకు సమాచారాన్ని పంపుతూ మూడున్నరేళ్ళ పాటు తిరుగుతూ ఉంటుంది. మీ ఇంట్లో డిజిటల్ కెమేరా ఉందా? దాని మీద 8 ఎంపీ అనో,10ఎంపీ అనో రాసుంటుంది కదా. అది మెగా పిక్సెల్స్‌లో చెప్పే దాని సామర్థ్యం అన్నమాట. దాంతో పోలిస్తే కెప్లర్‌లో ఉండే పెద్ద డిజిటల్ కెమేరా సామర్థ్యం ఎంతో తెలుసా? 98 మిలియన్ పిక్సెల్స్ సామర్థ్యం! ఈ కెప్లర్ కన్ను ఎంత సునిశితమైందో తెలుసా? భూమ్మీద ఓ చిన్న పట్టణంలో ఓ ఇంటి గేటు మీది లైటును ఆర్పేసినా ఇది పసిగట్టగలదు. ఇలాంటి కన్నుతో అది ఏదైనా గ్రహం ఉనికిని కనిపెట్టగానే వెంటనే మనం దాని మీదకి రాకెట్ వేసుకుని వెళ్ళి చూసి రావచ్చేమో అనుకోకండి. అది సాధ్యం కాదు. ఎందుకంటే మనకి అతి దగ్గరగా ఉండే నక్షత్రమే నాలుగు కాంతి సంవత్సరాల దూరంలో ఉంది. అంటే కాంతి వేగంతో (సెకనుకు 3,00,000 కిలోమీటర్లు) వెళ్ళినా నాలుగేళ్ళు పడుతుందని అర్థం. ఆ లెక్కన ఇప్పటి వరకూ మనం సాధించిన వేగాలతో అక్కడికి వెళ్ళడానికి వేలాది ఏళ్ళు పడుతుంది. మరైతే అలాంటి గ్రహం ఉనికి తెలిస్తే ఏం చేస్తారు? దాని నుంచి వచ్చే కాంతిని విశ్లేషించడం ద్వారా శాస్త్రవేత్తలు అది మన భూమిలాంటి గ్రహమేనా? దాని మీద జీవం ఉండే అవకాశం ఉందా? అనే అంశాలను పరిశోధిస్తారు. నిజానికి ఇప్పటికే మన సౌరకుటుంబం వెలుపల ఎక్కడెక్కడో నక్షత్రాల చుట్టూ తిరుగుతూ ఉండే గ్రహాల ఉనికి మనకి తెలుసు. ఇలాంటి గ్రహాలను 'ఎక్సో ప్లానెట్స్' అంటారు. ఇలాంటివి ఇంతవరకూ 342 ఉన్నాయని కనిపెట్టారు. కానీ వీటిలో దేనిలోనూ మన భూమి మీద ఉండేలాంటి వాతావరణం ఉన్న ఆనవాళ్ళు లేవు. ఇప్పుడు కెప్లర్ అత్యాధునికమైన పరికరం కాబట్టి. అది లక్షలాది నక్షత్రాలను చూస్తుంది. కాబట్టి మరిన్ని ఎక్సోప్లానెట్లను కనుగొనే అవకాశం ఉందని చెబుతున్నారు. బహుశా ఓ మూడేళ్ళలోనే అచ్చం మన భూమిలాంటి వాతావరణం ఉండే మరో గ్రహం ఎక్కడైనా ఉందేమోనన్న ఆనవాలు చిక్కవచ్చు! అందుకే మరి, కెప్లర్ కన్ను మీద ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి కలుగుతోంది. మానవ విజ్ఞానం అశ్చర్యం గొలుపుతోంది కదా! దీన్నిగూర్చి బైబిలు ఏమంటుందో క్రింది వాక్యంలో చదవితే బైబిల్ ఇంత గొప్పదా అని ఆశ్చర్యం కలుగక మానదు.


**★ ఇవి (విశ్వంలోనున్న నక్షత్రగ్రహ సముదాయాలు) ఆయన కార్యములలో స్వల్పములు. ఆయనను గూర్చి మనకు వినబడుచున్నది మిక్కిలి మెల్లనైన గుసగుస శబ్ధముపాటిదే కదా.**

గమనిక : మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి గమనించగలరు.

★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును.

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాను కట్టి సహకరించండి

క్రైస్తవనాడులో ప్రచురించబడే రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు.




"క్రైస్తవనాడు" మీకు రెగ్యులర్‌గా రావట్లేదా!? అయితే వెంటనే మాకు తెలియజేయండి

**మీరింకా చందాలు కట్టలేదా? వెంటనే పంపి సహకరించండి**

**చందాలు కట్టిన వారికే క్రమంగా పంపబడుతుంది, పాఠకులిది గమనించాలి.**

క్రైస్తవనాడు పాఠకులకు ప్రత్యేకం

బ్రదర్ ఎం.ఎ.పాల్ పాస్టర్ ఆధ్వర్యంలో సిస్టర్ మేరీ మార్గరెట్ తెలుగులో అనువదించిన జెకర్యాస్ టానీ ఫోమమ్ అనుభవంలో జనించిన రచన

# విజయవంతమైన ప్రార్థనకు మార్గము

(గత సంచిక తరువాయి)

## వేచియుండుట మరియు దేవుని అవసరతలు

దేవుడు కూడ అవసరతలు కలిగియున్నాడని దృఢంగా నమ్ముతూ వ్రాయుచున్నాను. ప్రభువు తన రాజ్యాధికారమును బట్టి నిర్ణయించిన వ్యక్తిగత అవసరాలు తన సన్నిహితులకే (ఆప్తమిత్రులకు) వెల్లడి చేస్తాడు. ఈ సన్నిహితులెవరంటే ఆయనను అమితంగా ప్రేమించేవారు, ఆయనను మాత్రమే ప్రేమించేవారు. ఈ ప్రేమ వారిని ప్రభువు సన్నిధిలో గంటలు, దినాలు, సంవత్సరాలు కూడా ఆయన తన అవసరములు బయలు పరుస్తారని నిరీక్షిస్తారు. ప్రార్థిస్తారు. ఇలాంటి విశ్వాసులు లోకసంబంధకార్యములు వేలాది సంవత్సరములు చేయటం కన్న దేవుని అవసరతల్ని తీర్చడానికి ఖర్చు పెట్టిన ఒక్క సెకెంటు అతి శ్రేష్టంగా భావాస్తారు.

మీరు దేవునిని ప్రేమించిన అతి శ్రేష్టులలో ఒకరైతే మిమ్ముమను మీరు ప్రత్యేక పర్చుకొని ఆయన కొరకు కనిపెట్టి యుండుమని ఆహ్వానిస్తున్నాను. మీరు ఆయన కొరకు ఎదురు చూచిన మొదటసారే ఆయన అవసరతు నీకు బయల్పర్చరు. ఆయన దీర్ఘకాలము తనకొరకు వేచియుండుమని పిలుస్తాడు. ఆ కనిపెట్టడంలో ఆయన కొరకు ఆక్రందించడంలో తన "అవసరతలు" నీకు తెలియజేస్తాడు. ఆయ తరువాత మన ఆత్మీయ ఆరాధన మునుపటి వలె ఎన్నడు ఉండదు.

దేవుని కొరకు ఈ విధంగా నడవాలని, అలాంటి ప్రయత్నం చేసే ధైర్యం ఉందా? అని నా హృదయంలో ఆలోచిస్తాను. ఇది చాల అద్భుతమైనది. దీనికి మూడు ముఖ్యమైన అవసరతలు ఉన్నవి. ఈ 3 శరీరాశకు అతీతమైనవి. మొట్టమొదటిది పరిపూర్ణమైన పరిశుద్ధత. ప్రభువు ఇతర విశ్వాసులనుండి కోరుకోనటువంటి, పాపం మీద ద్వేషం నీనుండి కోరుకుంటాడు. నీ స్వచిత్తానికి తావు లేకుండా నీ నుండి తన చిత్తము కొరకు, తన కార్యముల కొరకు సంపూర్ణమైన ప్రతిష్టను నీనుండి కోరుకుంటాడు. రెండవదిగా దేవుని సిన్నధిలో ఏకాంతంగా, ఒంటరిగా నిరీక్షిస్తూ గడుపుట. మీరు ఒక విధంగా మీ చుట్టు ఉన్న పరిసరాలనుండి (లోకం నుండి) విరమించుకొని ప్రభువుతో సన్నిహిత సంబంధం కలిగి ఉంటారు. అయితే మీరు కనిపెట్టిన మొదటిలో అత్యావసరమైన ప్రభువు సన్నిది లేనట్లు, లేక వెనక్కు తీసుకున్నట్లు అనిపిస్తుంది.

అయితే మీరు అట్లు ఒంటరిగా మనుషులనుండి, మరి కొద్దికాలం దేవుని నుండి వేరు పర్చబడతారు. మీరు దానికి సిద్దంగా ఉన్నారా? మహిమాన్వితుడైన యేసు ప్రభువు గెత్సెమనే తోటలో బాధాకరమైన సంగతిని దేనిని అనుభవించాడో అదే బాధను నీవు కూడ అనుభవించడానికి సిద్ధంగా ఉండాలి. ఎందుకంటే ఆయన శ్రమలలో కొదువైన వాటిని నీవు నెరవేర్చాలి. శిలువ వేయబడే ముందు ఆ శిలువలో తండ్రితో ఎడబాటు అనే గిన్నె సహింపలేనిదని అది తనకు అలవి కానిదని యెరిగి తండ్రీ ఈ గిన్నెను నా యొద్ద నుండి తీసివేయుమని ప్రార్థించెను. మూడవదిగా మీరు ఆయన కొరకు కనిపెట్టే సమయములో ఇతరులతో పంచుకొనకూడని విషయములు బయలు పరుస్తాడు. వ్యక్తిగత అవసరము బయలు పరిస్తే అది ఇంకెవరికీ మీరు పంచుకొనకూడదని ఆయన ఉద్దేశము. తన కొరకు మోయుటకు ఒక కాడిని దయచేయవచ్చు. కాని భారాన్ని తగ్గించడానికి వేరొకరితో పంచుకోడానికి ఇష్టపడదు.

అయితే మనిషి అపార్థం చేసుకునేటివంటి భారాలు మోయడానికి సిద్ధంగా ఉన్నారా? మీరు సిద్ధంగా ఉంటే, దేవునికి చెప్పండి ఆయన నీ హృదయాన్ని పరీక్షించి, సరితూచి నీ హృదయము నీ మాటలు ఒకే బాటలో ఉన్నాయేమో చూస్తాడు. అవి ఉన్నట్లయితే ఆయన తన విశ్వాసము లోనికి నిన్ను తీసుకుంటాడు. మీరు దీవించబడిన వారు అవుతారు.

## నిరీక్షించే ప్రజల కొరకు నిరీక్షించే దేవుడు

యెషయా 30:18 ఇలా చెప్తున్నాడు. - "కావున మీయందు దయ చూపవలెనని యెహోవా ఆలస్యము చేయుచున్నాడు. మిమ్మును కరుణింప వలెనని ఆయన నిలువబడి ఉన్నాడు,



పాస్టర్ జెకర్యాస్ టానీ ఫోమమ్
14-03-2009న ప్రభువునందు నిద్రించిరి

యెహోవా న్యాయము తీర్చుదేవుడు. ఆయన నిమిత్తము కనిపెట్టు కొనువారందరు ధన్యులు." - మన సర్వశక్తి గల దేవుడు మన యెడల కృపామయుడై ఉండులాగున మన కొరకు కనిపెట్టడానికి సిద్ధముగా ఉన్నాడనుట ఎంత అద్భుముతము! దీనికి బదులుగా తన కొరకు కనిపెట్టు ప్రజలను ఆయన కోరుకొంటున్నాడు. కనిపెట్టే దేవుడు మరియు కనిపెట్టే ప్రజలు కలిస్తే చాలా గొప్ప సంగతుల జరుగుతాయి. మనము, నువ్వు, నేను అట్టి ప్రజలమై ఉందుముగాక. తప్పకుండ ఆయన కృపను పొందుదుము గాక! ఆయన నామము స్తుతింపబడును గాక.

(ఇంకావుంది)


# ZION MINISTRERIAL INSTITUTE

(Affiliated to Zion Ministerial institute, PO Box 2008, Albuquerque, New Mexico 87103, USA)

Christ's Church, 50-50-36, T.P.T.colony, Visakhapatnam`530013

**Vision :**

**To impart the life transforming truths of the Word of God**

**Accreditation:**

**With the American Accrediting association of Theological Institutions**

| *Courses Offered:* | | కోర్సు వివరములు | |
|---|---|---|---|
| Certificate Course | - 6 months | సర్టిఫికెట్ కోర్స్ | - 6 నెలలు |
| Certificate in Theology | - 1year | సర్టిఫికెట్ ఇన్ థియాలజి | - 1సం॥ |
| Dip.in Theology | - 2years | డిప్లొమా ఇన్ థియాలజి | - 2 సం॥లు |

**For Prospectus & Application Contact**
**Director**
**Zion Ministerial Institute (ZMI)**
**50-50-36, T.P.T. Colony, Visakhaptanam-530013,**
**A.P. India, Cell : 9393104959, 9989691558**

# BIBLICAL STUDY TOUR & PILGRIMAGE

**ISRAEL, PALESTINE, EGYPT & JORDAN**
**12 DAYS TOUR, YEARLY 7 TIMES**

*Once in life Time Opportunity to Visit more than 114 Major Biblical Holy Places from Genesis to Revelation*

# FOOT STEPS OF "ST.PAUL"

**Once in every Year, 17 Days Tour**

*Visiting all the important Places of 4 Missionary Journeys of St. Paul mentioned in the Acts of the Apostles & The Seven Church of Book of Revelation*


With
The World Renowned Evangelist and the Bible Scholar

**REV. DR. SHOWRY BABU KONA**

**Contact : Mobile : +91-9444018408 / 9444315016; +91-44-24613187 / 65367077**
**Vizag : K. Joseph, Mobile : +91-9848253577**

యెహోవాయందు నమ్మకముంచువాడు వర్థిల్లును-బైబిల్

# SAHITHI CERAMICS



**ALL WALL & FLOOR TILES**

**SANITARY WARE**

#48-1-22/2, Srinagar, Near Ramatalkies, Visakhapatnam-16

**Phone : 0891-6455880, Mobile : 92 91 49 18 15**





★ వివాహము అన్ని విషయములలో ఘనమైనది. అనే దేవుని వాక్యాన్ని బట్టి....

**వైవాహిక జీవితంలో 25 వ సంవత్సరంలోకి అడుగిడిన ఎడిటర్ దంపతులకు మా అభినందనలు**

**-క్రైస్తవనాడు స్టాఫ్**

◄ ఎడమనుండి వరుసగా.... అల్లుడు ఎ. ప్రేమ్‌కుమార్, కుమార్తె శివలక్ష్మి, మనుమడు స్వర్ణరాజ్‌పాల్, వై.కె.రాజు, చిన్న కుమారుడు ధనరాజు, మంగమ్మ,పెద్ద కుమారుడు — లీలా రవిరాజు

❑ మీలో అనేకులు ఇంతకు ముందు ఎరుగని లేఖన నిగూఢ మర్మాలు ❑ ఔనా! అని ఆశ్చర్యపరిచే అంశాలు

❑ లేఖనం ఇంతస్పష్టంగా వివరిస్తుంటే ఇన్నాళ్లూ ఎందుకు గ్రహించలేక పోయామని మీ కన్పించక మానదు.

❑ మూస బోధల్లో మిమ్మల్ని మభ్యపెట్టి తమ పబ్బం గడుపుకొంటున్న వారి ఆటలు ఇక సాగవని మీరే చెబుతారు.

❑ దుర్బోధకులను అడ్డగించి సరియైన మార్గాన నడిపించే మార్గదర్శకులుగా మీరే అవుతారు.

❑ పనిలో పనిగా అనేక దుర్బోధకులు వారు వ్రాసిన పుస్తకాలలోను వారు చేస్తున్న ప్రసంగాలు (సభల్లోనైనా లేక టీ.వి.ల్లోనైనా) లేఖన వెలుగులో అవి ఎంతవరకు నిజమోనన్న వివరణలూ వస్తాయి. వారి వారి పేర్లతో సహా సంపూర్ణ వివరాలిస్తూ ఆయా రచనలు సాగుతాయి. బట్టబయలు కాబోతున్న దుర్బోధకుల ఆట కట్టించండి. తద్వారా దేవునిలో మీరు ఎంత ఎదిగారో లోకానికి కన్పరచుకోండి! దేవునిలో అత్యధిక మహిమను పొందండి!! అనేకులను ఆ మహిమను పొందేవారిగా చేయండి!!!

"శ్రమదినాల్లోనున్నామా?" "గ్రహాంతర వాసులున్నారా?" తదితర అనేక అంశాలను గూర్చి లేఖనాల వెలుగులో.... 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా!?!' శీర్షికలో చదివి లేఖనాలకు లోబడి బలపడండి. సత్యం ఎరగండి! దుర్బోధకులను ఖండించండి!!

ప్రతీనెల విశాఖలో...

రెవ. డా. **పి.జె. స్టీఫెన్‌పాల్** గారి

ప్రసంగాలు !

ఆఖరి శనివారం

కళాభారతి ఆడిటోరియం, మద్దిలపాలెం

సా॥ 6 గం॥ల నుండి




<u>లోకోక్తి :</u> క్షమించడం వల్ల గతం మారిపోకపోవచ్చు, కానీ భవిష్యత్తు మాత్రం తప్పక

శిక్షణ పొందండి ! శిష్యులనుగా చేయండి !!

# మరనాత వేద పాఠశాల - విశాఖ

**మరనాత విశ్వాస సమాజపు పరిచర్య**



తెలుగు వారికి సువార్తను అందించే మహోద్యమంలో సుశిక్షితులైన సువార్తికులు, కాపరుల కొరత తీవ్రంగా ఉంది. పనివారు ఎంత మంది ఉన్నా చేయవలసిన పని ఎంతో మిగిలి ఉంది.

సత్య సువార్త మార్పులేనిది కాని మారుతున్న కాలానుగుణంగా సువార్త పరిచర్య పద్ధతులలో మార్పు రావాలి. రెండుదశాబ్దాలకు పైగా **మరనాత వేదపాఠశాల** యువతను సేవ, వాక్య తర్ఫీదులో దైవ సేవకు, దేశసేవకు అక్కరకు వచ్చే యోధులుగా తీర్చిదిద్దుటలో ఉన్నతస్థాయికి చేరుకున్నది. దైవజనులు **శ్రీ గుళ్ళపల్లి మోజెస్ చౌదరిగారి ఆధ్వర్యంలో** ప్రకృతి అందాలొలికే విశాఖ నగరంలో శిక్షణ అందివ్వబడుచున్నది.

**నిర్వహించు కోర్సు :** 1 ) **Diploma in Biblical Studies (D.B.S)**
రెండు సంవత్సరములు (4సెమిస్టర్లు)
2) **Bachelor of Theology (B.Th)**
మూడు సంవత్సరములు (6సెమిస్టర్లు)

**ఈ కోర్సుకు అర్హతలు** : రక్షణానుభవము,సేవార్థమైన దేవుని పిలుపు, సమర్పణ, 18 సం॥ల పైన వయస్సు గలవారు .

**భోజనము, వసతి** : ఉచితం — స్త్రీలకు ప్రత్యేక వసతి.

**బోధనా భాష** : తెలుగు

వేద విద్యలో భాగంగా ఆసక్తి పరులకు సంగీతం, కంప్యూటర్, ఆంగ్ల భాషలలో ప్రత్యేక శిక్షణ.
వేద విద్య పూర్తిచేసినవారికి సంఘ స్థాపన, సేవార్థమైన ప్రోత్సాహ మియ్యబడును.

ఏప్రియల్ 20 నుండి మే30 వరకు 6 వారముల పాటు వేసవి తరగతులు కూడా నిర్వహించబడును.

**ప్రత్యేకతలు**
విద్యార్హతలు, వాక్యపరిజ్ఞానము, స్వదేశీ, విదేశీ సేవానుభవం కల్గిన అధ్యాపకబృందం. వ్యక్తిగతశ్రద్ధ, క్రమశిక్షణ, సిద్ధాంత, ఆచరణాత్మక సబ్జక్టుల సమన్వయము .

వాక్యతర్ఫీదు పొందనాసక్తి గలవారు అప్లికేషన్ నిమిత్తము రూ. 30/- లు పంపి, పొంది, పూర్తిచేసి వెంటనే పంపించవలెను.



**ప్రారంభ తేది : జూన్ చివరి వారంలో, 2009**

వివరములకు సంప్రదించవలసిన చిరునామా :
రెవ. శిరిపురపు సైలస్ ప్రకాష్ M.Com., M.Div. (U.S.A), డైరెక్టర్
డోర్.నెం. 50-1-61/3 అల్లూరి సీతారామరాజు నగర్, సీతమ్మధార,
విశాఖపట్నం - 530 013. 9949590555,(0891) 2793296

# FREE BIBLE BOOKS

**WRITE / SMS TODAY**

*S.VIJAYA PRAKASH*
58-11-18, Sanjeevayya Nagar
Rajahmundry-533105.

Phone: 0883-2463541
Cell : 9346952065

## తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును

### సైన్స్

- సూర్యునికి అతి దగ్గరగా ఉన్న గ్రహం బుధుడు.
- తూర్పు నుండి పడమర వైపు తిరిగే గ్రహం శుక్రుడు.
- ప్రపంచాన్ని 24 సమయాభావ ప్రాంతాలుగా విభజించారు.
- సూర్యుని కాంతి భూమిని చేరుటకు పట్టుకాలం 8.3నిమిషాలు.
- ఇండియన్ స్టాండర్డ్ టైమ్‌కు నిర్ణయించబడిన రేఖాంశం 82 1/2 డిగ్రీల తూర్పు రేఖాంశం.
- మకర రేఖకు, కర్కాటక రేఖకు మధ్యన ఉండి సూర్యరశ్మిని ఎక్కువగా గ్రహించే ప్రదేశం అత్యుష్ణమండలం.
- గ్రీన్‌విచ్ కాలమానం కంటే భారత కాలమానం 8 గంటలు ముందుంది.
- కుజుడు బృహస్పతికి మధ్యలో తిరిగే చిన్న గ్రహాలను ప్లానేటాయిడ్స్ అంటారు.
- కక్ష్యలో సూర్యుని నుంచి అత్యంత దూరంగా చంద్రుడు ఉంటే అఫోజి అని పిలుస్తారు.
- శుక్రుడుని మార్నింగ్ స్టార్ అని పిలుస్తారు.
- విశ్వంలో విరివిగా దొరికే మూలకం హైడ్రోజన్.
- సౌర కుటుంబంలో అత్యంత వేగమైన బుధ గ్రహం సూర్యునికంటే ముందుగా ఉదయించి ఆలస్యంగా అస్తమిస్తుంది.
- నవ గ్రహాలలో అందమైన గ్రహం నీటిలో తేలియాడే గ్రహం శని.

### భారతీయం

- ఖిలాయ్ ఉక్కు కర్మాగారాన్ని సోవియట్ యూనియన్ దేశ సహకారంతో స్థాపించారు.
- దుర్గాపూర్ ఉక్కు కర్మాగారం పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో ఉంది.
- స్వర్ణచతుర్భుజి పథకం జాతీయరహదారులకు సంబంధించింది.
- భారతదేశంలో అత్యధికంగా నౌకాయాన యోగ్యమైన జల మార్గాలున్న రాష్ట్రం ఉత్తరప్రదేశ్.
- భారతదేశంలో కాలువల ద్వారా రవాణా మార్గం అత్యధికంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉంది.
- భారతదేశంలో నదీ సంబంధమైన ఓడరేవు కలకత్తా.
- భారతదేశంలో అత్యంత లోతైన భూ పరీవేష్టిత నౌకాశ్రయం విశాఖపట్నంలో ఉంది.
- సహారా అంతర్జాతీయ విమానాశ్రయం ముంబయి నగరంలో ఉంది.
- బీహార్, జార్ఖాండ్ రాష్ట్రాలకు కేటాయించిన పిన్‌కోడ్ మండలం సంఖ్య 8.
- యురేనియంని పసుపు పచ్చని కేక్ (Yellow cake) అని అంటారు.
- కాక్రపార అణువిద్యుత్ కేంద్రం గుజరాత్ రాష్ట్రంలో ఉంది.

### జి.కె.

- ప్రపంచంలో అతి పెద్ద విమానాశ్రయము రియాద్ (సౌదీ అరేబియా) లోని కింగ్‌ఖలీద్ అంతర్జాతీయ విమానాశ్రయము
- ప్రపంచంలో ఎత్తైన విమానాశ్రయము టిబిట్‌లోని 'లాసా' విమానాశ్రము
- ప్రపంచంలో అతి పెద్ద చర్చ్ వాటికన్ సిటీలోని బసాలికా చర్చ్
- ప్రపంచంలో అతి పెద్ద రైల్వే స్టేషన్ న్యూయార్క్‌లోని గ్రాండ్ సెంట్రల్ రైల్వేస్టేషన్
- ప్రపంచంలో అతిపెద్ద రైల్వే ప్లాట్‌ఫారమ్ ఖరగ్‌పూర్‌లోని రైల్వే ప్లాట్‌ఫారమ్
- ప్రపంచంలో అతి పెద్ద గ్రందాలయం వాషింగ్టన్‌లోని కాంగ్రెస్ లైబ్రరీ
- ప్రపంచంలో అతి పెద్ద దేశం రష్యా
- ప్రపంచలో అధిక జనాభాగల దేశం చైనా
- ప్రపంచంలో అతి పెద్ద ఎడారి సహారా ఎడారి
- ప్రపంచంలో అతి పొడవైన నది నైలునది
- ప్రపంచంలో అతి పెద్ద ఖండం ఆసియా
- ప్రపంచంలో అతి చిన్న ఖండం ఆస్ట్రేలియా
- ప్రపంచంలో అతి పెద్ద సముద్రం పసిఫిక్
- ప్రపంచంలో అతి లోతైన సముద్రం పసిఫిక్
- ప్రపంచంలో అత్యంత ఎత్తైన పర్వత శిఖరం ఎవరెస్ట్ (హిమాలయాలు)
- ప్రపంచంలో అత్యంత ఎత్తైన పీఠభూమి టిబెట్ పీఠభూమి



# రెవ.పి.సుందర్‌సింగ్

(భీమిలి బాప్టిస్టు సంఘ నాయకులు)

## పున:ప్రారంభించిన సమాధుల దొడ్డి

- ❑ నూతనంగా నిర్మించబడిన ప్రహరి గోడ
- ❑ మేయిన్ గేట్ బహూకరించిన విజయ నగరం బాప్టిస్టు సంఘ నాయకులు ఎం.ఎ.నాయుడు దంపతులు
- ❑ పాల్గొన్న భీమిలి బాప్టిస్టు సంఘ పెద్దలు



రెవ. ఎం.ఎ.నాయుడు దంపతులు

రెవ.పి. సుందర్‌సింగ్



అనేక ఒడిదుడుకులను జయించి భవిష్యత్తులో దేవుని కొరకు అనేక కార్యాలు చేయాలని నూతనంగా ఏర్పడిన కార్యవర్గం తీర్మానించింది. నాటి కార్యక్రమంలో పాల్గొన్న అందరూ ఏకభావంతో తమ సంతోషాన్ని వ్యక్త పరిచారు. ఎటువంటి కార్యక్రమమైనా దిగ్విజయంగా జరిగేందుకు తమ వంతు సహకారం అందిస్తామని చెప్పారు. స్త్రీలు కూడా సంఘ అభివృద్ధిలో తమ వంతు సహకారం అందిస్తున్నారని సంఘ పెద్దలైన రెవ. జాన్ మోజెస్ మరియు రెవ జోసెఫ్ జేమ్స్ చెప్పారు. రాబోవు కాలంలో సంఘం తరుపున పరిచర్యను మరింత విస్తరిస్తామని రెవ. జోసెఫ్ జేమ్స్ క్రైస్తవనాడుకు తెలిపారు.




తగరపు వలసలో పెంతెకోస్తు చర్చి ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన

# క్రైస్తవ ఉజ్జీవ మహాసభలు



బ్రదర్ రఫాయేలు (ముఖ్యప్రసంగీకులు)




బ్రదర్ బి.ఇ.విజయకుమార్ (తొలిపలుకులు)




ప్రార్థనను గూర్చి బోధిస్తున్న పాస్టర్ ఎం.మోహనరావు (క్రైస్ట్ కేర్ & క్యూర్ మినిస్ట్రీస్)



హాజరైన విశ్వాసులు



# కల్వరి మహోత్సవాలు

<u>విశాఖలో చర్చలకు దారితీసిన అంశాలు</u> :

- ❑ స్థానిక నాయకులను పట్టించుకోని కల్వరి?
- ❑ వ్యాపారధోరణి కనబర్చిన కల్వరి?
- ❑ పాస్టర్లను తిట్టేందుకే ఈ సభలా?
- ❑ ధనసంపాదనకోసమేనా ఈ మహోత్సవాలు?
- ❑ సతీష్ కుమార్ బోధించేది వాక్యమా? లౌక్యమా?
- ❑ ప్రోగ్రాం స్పాన్సర్లకు సతీష్‌కుమార్‌తో బ్రేక్‌పాస్ట్‌లు!
- ❑ క్రీస్తు పేరున అసలేం జరుగుతుంది?!

సమాధానాలు జూన్ సంచికలో... (తప్పక చదవండి)




# చాకిరేవు

**- ఎడిటర్**

పై వాక్యము నేడెందరో మినిస్ట్రీల అధిపతుల్లో నెరవేరుట చూస్తున్నాం. మినిస్ట్రీ అధిపతుల్లో అనేకమంది మా బ్రతుకు మునుపటిరోజుల్లో ఎంతో దుర్భరంగా గడిచేదని చెబుతుంటారు. మరికొందరు ఒక మోస్తరు జీవనం గడిపేవారమని చెబుతుంటారు. ప్రభువు తనపనిచేస్తారని నమ్మి ఇచ్చిన ధనంతో తర్వాతి దినాల్లో వారు అతి విలాసవంతజీవితం గడుపుట అనేక చోట చర్చనీయాంశమగుట వింటున్నాం. కొందరు మినిస్ట్రీల అధిపతులైతే సొంత సాక్ష్యాలే అలా చెబుతుంటారు. మరి కొందరి జీవితాలను పరికించి చూసినా తెలుసుందని విశ్వాసుల మాట. వారు అలా అనతికాలంలోనే ఓ వెలుగు వెలుగుతారు. తర్వాత దినాల్లో చతకిలబడిపోతున్నారు. అయినా సేవలో దిగజారిపోతున్నామన్న ఆలోచనే వారికుండుట లేదు.ఈ విషయం నాకూ ఎందరో సహోదరులు తెలుపుతుంటారు. అపుడు నాకు ఒకింత బాధ కల్గుతుంటుంది. బాధ ఎందుకని మీకన్పించవచ్చు. ఎందుకంటే వారు దేవుని లేఖనాలను సరిగా ఎరగనందుకు! తమ బ్రతుకుల్లో వాటిని అన్వర్తించుకోనందుకు!! కనీసం వారు సేవలో చతికిలబడినప్పటి నుండైనా దేవుని యెడల వారు, వారి కుటుంబం యావత్తూ భయభక్తులతో మెలగి తమ తప్పును ఒప్పుకొని విడువనందుకు!!! ఎత్తి చూపిన సహోదరులపై కోపగించుకుంటారేగాని వారు మారరు. ఎందుకంటే అహంభావం వారికి అడ్డొస్తుంటుందన్నది బైబిలు పండితుల మరియు పెద్దల మాట. అట్టివారు ఒకటాలోచించుకోవాలి! అదేదనగా ఒకప్పుడు మేము ఏమీలేనివారమేగా అని. మరి నేడు దేవుని దయవలన కల్గిన దాంతో దేవుని సేవ పెరగాలేగాని తమలో అహంభావం పెంచుకోరాదని గుర్తెరగాలి. వీరికంటే ఘనులైన వారెందరో కాలగర్భంలో నామరూపాల్లేకుండా కల్సిపోయారన్నది వారు నిరంతరం గుర్తుంచుకోవాలి. మనం దేవుని ప్రేమను బట్టి మన తరం వారికి సేవ చేయుటకు దేవునిచే పిలువబడి క్రైస్తవులంగా లోకస్తులచే గుర్తించబడుతున్నామన్నది మరువరాదుసుమా! సేవకులమైన మనకెందుకీ అహంభావాలు! ఆర్భాటాలు!! అని ఎప్పటికప్పుడు బేరీజు వేసుకుంటుండాలి. మనం దేవుని దయవలన ఎంత ఎత్తుకెదిగినా దానికి తగినంతగా సేవలోనూ ఎదగాలన్నదే ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. అయినా పైన చదవబడిన వాక్యంలో త్వరితంగా దొరికిన స్వాస్థ్యము చివరకు వెళ్తున్న కొద్దీ దీవెన నొందక పోవునని ఉందిగా. అందువల్ల సొమ్ము ఎంత త్వరగా చేరి ధనవంతునిగా లోకంలో గుర్తించబడతారో అంతే తొందరగా దిగజారవచ్చన్నది ఎరుగుటే విజ్ఞుల లక్షణం. నేడు అనేక మినిస్ట్రీల అధిపతుల విషయంలో జరిగిందిదే! కాబట్టి మనలో ఎవరైనా దేవునిలో ఎదిగితే అందుకు తగిన గుర్తింపు దేవుడే ఇస్తారు. ఇది లేఖన సత్యం. లోకంలో మన ఎదుగుదల క్రమక్రమంగానే ఉంటుందని వాక్యం స్పష్టం చేస్తుంది. అందుకు విరుద్ధంగా అతి తక్కువ సమయంలో 'లోకంలో' ఎదిగిన వారెవరైనా చతికిలబడక తప్పదు. సృష్టి నిర్మాణం కూడా అలానే క్రమ క్రమంగానే కన్పడుతోంది. ఇది దేవుని నియమం. క్రమ క్రమంగా ఎదుగుటన్నది దేవుని ప్రణాళిక. దేవుని చిత్తం. ఇది అందరూ ఎరుగుట అవశ్యం. అట్టివారు దేవునిలో తుదవరకు తలగానే ఉంటారు గాని తోకలా ఉండరన్న లేఖనాన్ని తమ బ్రతుకుల్లో నెరవేర్చు కొన్నవారు. లోకం కూడా వారినలాగే గుర్తిస్తుంది. భూమిపైకి యాత్రికులంగా వచ్చిన మనం మన యాత్రాసమయాన్ని ఆహ్లాదకరంగా దేవుని చిత్తప్రకారం ముగించు కొనుటకే ప్రయత్నించాలి. ఇరుకు మార్గమైన దేవుని మార్గంలో ప్రవేశించుటకు పోరాడాలి. మన ఎదుగుదల దేవునిలోనే దేవుని కోసమే అయిండుట శ్రేయస్కరం! ఏమంటారు?

## ★ మొదట బహు త్వరితముగా దొరికిన స్వాస్థ్యము తుదకు దీవెన నొందకపోవును.



ప్రసంగిస్తున్న సాధు యోహాను


**అపోస్తలిక్ ఫెయిత్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో**

**అపొ.యనమల ఐజక్ నిర్వహించిన**

# పర్ణశాలల పండుగ

**దృశ్యమాలికలు....**

సంపూర్ణ వివరాలు వచ్చే సంచికలో....






ప్రార్థిస్తున్న అపొ.యనమల ఐజక్



హాజరైన విశ్వాసులు


మీ కోసం

**వధువు / వరుడు వివరాలు పంపి వివాహం కుదిరేంత వరకు ప్రకటించుకొనండి......**

**ఉచితంగా**

**పెండ్లిరోజు/ పుట్టినరోజు/ నిద్రించిన రోజు వివరాలు పంపి ప్రకటించుకొనండి.**

మా కానుక

మన కోసం

అంతకుముందే క్రైస్తవనాడుకు సంవత్సరచందా రూ॥ 200/- పంపండి. చందాలు కట్టుట మీ వంతు!
మిమ్మునుగూర్చి ప్రచురించుట మా వంతు!!

దీవెనకై

మా కోసం

ప్రభువైన యేసుక్రీస్తు మీ కార్యాలను 'సఫలం' చేసిన తర్వాత కృతజ్ఞతాభినందనలు తెలుపుతూ కనీసం ఓ ఉత్తరం వ్రాయుట మరువకండి. క్రైస్తవనాడును గూర్చి మీ అనుదిన కుటుంబ ప్రార్థనలలో గుర్తుచేసుకోవాలని మా అభ్యర్థన.

విస్తరణకు

గమనిక : మోసగాళ్లున్నారు జాగ్రత్త! క్రైస్తవనాడు వారమని మీ దగ్గరకు ఎవరొచ్చి చందాలు కట్టమన్నా ఐడెంటిటీ కార్డు చూపమనండి. తగు రసీదు అడగండి. క్రింది నెంబర్లలో దేనికైనా ఫోన్ చేయండి, అలా మనం కూడి మోసగాళ్లను అరికట్టాలి. సెల్ : 9490266640, 9346960601, 9292006116.



## మాస్టర్స్ కాలేజ్ ఆఫ్ థియోలజీ (యం.సి.టీ)

**విశాఖపట్టణం**

**(సిరంపూర్ యూనివర్సిటీ అనుబంధ కళాశాల)**

యువతకు వాక్య పరిచర్య పరిజ్ఞానాన్ని అందించి, పరిశుద్ధ బైబిలు గ్రంథమును క్రమ పద్ధతిలో బోధించగల సామర్థ్యాన్ని పెంపొందించుటకు బలమైన సేవకులైన నాయకులుగా మరియు సువార్త - సంఘ పరిచర్యలకు పనికొచ్చురీతిలో తర్ఫీదు నొందుటకు పిలువబడిన యువకులు, యువతుల నుండి క్రింది తరగతుల ప్రవేశము కొరకు దరఖాస్తులు కోరుచున్నాము.

**ENGLISH MEDIUM COURSES OFFERED**

| | | |
|---|---|---|
| ఇంటిగ్రేటెడ్ బి.డి Integrated B.D. | ఇంటర్ పాసయిన వారికి Inter Pass | ఐదు సం॥ల కోర్సు సిరంపూర్ డిగ్రీ (Serampore Degree) |
| బ్యాచులర్ ఆఫ్ థియోలజీ B.Th. | ఇంటర్ పాసయిన వారికి Inter Pass | నాల్గు సంవత్సరాలు, యం.సి.టి. డిగ్రీ (College Degree) |
| సి.టి.హెచ్. / డిప్లొమా C.Th/Diploma | పదవ తరగతి పాసయిన వారికి X Pass | రెండు సంవత్సరాలు. యం.సి.టి. డిగ్రీ (College Degree) |

ప్రత్యేకతలు :

- విశాలమైన తరగతి గదులు - సువిశాలమైన ఆవరణం - ఆధునిక వసతులు గల భవంతులు
- ఆధ్యాత్మిక పరిణితికి అహర్నిశలు పరిశ్రమించే ఉన్నత విద్యావంతులైన అధ్యాపక బృందం
- వేలాది గ్రంధాలతో కూడిన ఆధునిక వసతులు గల గ్రంథాలయం - అధునాతన కంప్యూటర్ ల్యాబ్ సౌకర్యం
- సాధనతో పాటు అభ్యాసన

అప్లికేషన్ మరియు వివరములకు వెంటనే రూ. 75/- యం.ఒ.చేయండి

డైరెక్టర్ (లేదా) ప్రిన్సిపాల్

మాస్టర్స్ కాలేజ్ ఆఫ్ థియోలజీ

ఫ్లాట్ నెం. 5-7, కొమ్మాది రోడ్, మధురవాడ

విశాఖపట్నం - 530 041

ఫోన్ : 0981-2739803, 2526342

ఇ-మెయిల్ : mctvizag@sify.com


RNI APTEL/2006/17980


★ సంతోషహృదయునికి నిత్యము విందు కలుగును




రండి! వినండి !! రాకడకుసిద్ధపడండి !!!

దేవుడు ఫాదర్ ఎమ్.దేవదాసు అయ్యగార్కి బయలు పరచిన బైబిలు మిషన్





ఒలీవల మహిమ మందిరం

## రాకడ సువార్త సభలు

స్థలం : శుభం గార్డెన్ ఫంక్షన్ హాల్ , పాత జైలు రోడ్డు మున్సిపల్ ఆఫీస్ దగ్గర , విశాఖపట్నం.

తేదీలు-2009 మే 28, 29 గురు శుక్రవారములు ప్రతి రోజు సా॥6 గం॥లకు

— వర్తమానికులు —



బిషప్.రైట్ .రెవ డా॥ ఎ.జాన్ అయ్యగారు
బైబిల్ మిషన్ ప్రెసిడెంట్ , అంతర్జాతీయ వర్తమానికులు
గొప్ప స్వస్థత వరము కలిగిన దైవజనులు ముదునూరుపాడు



అపో॥ రెవ.డా॥ పి.సజీవరావు అయ్యగారు
బైబిల్ మిషన్ వైస్ ప్రెసిడెంట్
అంతర్జాతీయ వర్తమానికులు, సర్పవరం

అందరూ ఆహ్వానితులే

ప్రేమతో మిమ్మును ఆహ్వానించువారు
పాస్టర్. గంటా జాన్ విల్సన్ మరియు సంఘ సభ్యులు
ఒలీవల మహిమ మందిరం, అక్కయ్యపాలెం, విశాఖపట్నం.
సెల్ : 93951 17388, 93931 16266

దూర ప్రాంతముల నుండి వచ్చు వారికి భోజన సదుపాయం కలదు




"క్రైస్తవనాడు" మీకు రెగ్యులర్‌గా రావట్లేదా!?
అయితే మాకు వెంటనే తెలియజేయండి

మీరింకా చందాలు కట్టలేదా? వెంటనే పంపి సహకరించండి

చందాలు కట్టిన వారికే క్రమంగా పంపబడుతుంది,
పాఠకులిది గమనించాలి.


## విశ్వవాణి రక్షణ సువార్త మహాసభలు

తేదీలు : 22,23,24, మే 2009

స్థలం : అంధ్రా బాప్టిస్టు సంఘ ఆవరణ, తగరపు వలస, విశాఖ జిల్లా.

సమయం : ప్రతిరోజు సా॥ 6-30గం॥ల నుండి...

సంప్రదించవలసినవారు
సంఘకాపరి రెవ.జి. యేసుపాదం
ఫోన్ : 9848982238
ఎ.కన్నబాబు (విశ్వవాణి)
ఫోన్ : 9985877196

అందరూ ఆహ్వానితులే

సంఘాధ్యక్షులు:
రెవ. ఎం. జాన్ మోజెస్,
ఫోన్ : 9397031238

కార్యదర్శి
బ్రదర్ జోసెఫ్ జేమ్స్
ఫోన్ : 9290784823
జాయింట్ సెక్రటరీ ఐ.ఇశ్రాయేల్ రోమర్
ఫోన్ : 9885982417


ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ముత్యాల సరాలు | పేదలను ప్రేమించు

నేను చూశాను ఆకలితో అల్లాడి మర్రిచెట్టు క్రింద మరణించిన ముసలివాణ్ణి, వంతెన క్రింద నిండు చూలాలు ప్రసవించి ప్రాణం కోల్పోయిన దృశ్యాన్ని, తల్లిలేక తండ్రిలేక ఏడుస్తూ ఏడుస్తూ ముంజేతుల, కళ్ళు తుడుచుకుంటూ మురికి కాలవ ప్రక్కన నిద్రించిన మూడేళ్ళ పసిబాలుణ్ణి, క్షయగ్రస్త భార్య ఇక బ్రతకదని డాక్టరు చెప్పినప్పుడు వణికిపోయిన అశక్త చిన్న ఉద్యోగిని, నేను చూశాను మూర్తీభవించిన దైన్యాన్ని, హైన్యాన్ని శవాకార వికారుల్ని, ఈ బాధమయ గాధల్ని వినేదెవరు, పేదల క్షుధార్తి తీర్చేదెవరు. ఇలా చదువుకుంటూపోతే వెంటనే గుర్తుకొచ్చేది, గుర్తు రావలసింది క్రొత్త నిబంధనలోని (బైబిల్లో భాగం) వాక్యాలు: "దయగల వారికి దేవుని దయ దొరుకుతుంది", "నిన్ను నీవు ఎలా ప్రేమించుకుంటావో ఇతరులను, పేదవారిని, అలా ప్రేమించు". " అనాధుల్ని వితంతువులను కష్టాలలో ఆదుకో". మానవ కళ్యాణంకోసం సిలువపై ప్రాణాలర్పించిన యేసు జీవిత చరిత్రకూడా వుండే ఆ క్రొత్త నిబంధనకోసం వ్రాయండి ఉచితంగా పంపిస్తా.

## నిరీక్షణ

*ఇదీ అడ్రసు*
*పోస్ట్‌బాక్స్ నెం.608,*
*సీతమ్మధార, విశాఖపట్నం-13.*

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!



ప్రపంచ మారుమనస్సు రక్షణ మరియు స్వస్థత కొరకు

# ప్రపంచ ప్రార్థనాదినం

మే 31 సా॥ 5గం॥ల నుండి... అందరూ ఆహ్వానితులే క్రీ.శ. 2009



### ప్రార్థన జరిగే ప్రాంతాలు

| | |
|---|---|
| ఆరిలోవ | రెవ. వై.జార్జిబాబు |
| | రెవ. జి. సామ్యూల్ |
| గాజువాక | రెవ.ఎస్.డి. నెల్సన్ |
| | రెవ.ఎస్.రాజు & |
| | రెవ. ఎస్.రవి |
| పెందుర్తి | రెవ.డా.సిహెచ్. డానియేల్ |
| | రెవ.బి. వరప్రసాద్ |
| ఎన్.ఎ.డి.జంక్షన్ | రెవ.డి.జె. సమర్పణరాజు |
| | రెవ.రాజేంద్ర సుందర్ |
| మధురవాడ | రెవ. పి.భాస్కరరాజు |
| | రెవ. పి.ప్రసాదరావు |
| విశాఖ సిటి (ఆర్.కె.బీచ్) | రెవ. డా.ఎం.ఎ.పాల్ (స్టేట్ కో-ఆర్డినేటర్) |

### కమిటీ

| | |
|---|---|
| ఛైర్మన్ | బిషప్ డా. కె.ఆర్.సింగ్ |
| వైస్‌ఛైర్మన్లు | రెవ.ఎస్.డి.నెల్సన్, |
| | రెవ.ఎ.జె.ఆనంద్‌కుమార్ |
| ట్రెజరర్ | రెవ. డి.జె.విల్సన్‌బాబు |
| ఛీఫ్ | రెవ.డా.ఎన్.కృపారావు |
| కో-ఆర్డినేటర్స్ | రెవ.డా.విన్సెంట్ జకర్యా |
| కో-ఆర్డినేటర్స్ | రెవ.ఎన్.రాజ్‌కుమార్ |
| | రెవ.రమ్యారావు |
| | రెవ.ఎం.ఆర్.జేమ్స్ |
| | మిస్ అనితా |
| | సిస్టర్ ఎం. సరోజిని |
| | సిస్టర్ రూత్ |

### పెయిట్రన్స్

బిషప్ వి.జి. దేవదాస్
రెవ.డా. జాన్సన్ టైటస్
బ్రదర్ రోలాండ్ విలియమ్స్
రెవ. డా. అరుణ్‌కుమార్ కె. మహంతి
బిషప్ డా. సుధీర్ కె. మహంతి
రెవ.డా. సిహెచ్. అర్జున రావు
రెవ. డా. పి.యేసుపాదం
రెవ. డా. ఎం. దేవదాస్
పాస్టర్ ఎం. మోహనరావు
అపో.వై.ఐజక్
రెవ.డా. అబ్రహామ్ లింకన్
రెవ. డా. ప్రవీణ్ చంద్
ప్రొఫెసర్ అబ్రహామ్
రెవ. జి. ఐజయా & రెవ. జోసెఫ్ ప్రకాష్

★ సంతోష హృదయము ముఖమునకు తేటనిచ్చును

Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 3-178, 5th Lane, Adarsh Nagar, Visakhapatnam - 530 040, Andhra Pradesh.
Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam - 20